



# ప్రేమ పరీక్ష

మిత్రా

''నిన్ను ఎలా సంబోధించాలో తెలియడం లేదు. ఎలా సంబోధించినా, అది నిన్ను వ్యక్తపరచదు. నా మనసంతా పెట్టి ఈ ఉత్తరాన్ని రాస్తున్నాను. నీ తలపు నాకు సంపెంగలోని సువాసనల్ని తీసుకువస్తుంది. నీ రూపం నా నవనాడుల్లో ఆహ్లాదాన్ని నింపుతుంది. నువ్వంటే నాకు చాలా... ఏం చెప్పను? ఏం చెప్పినా, 'ఇంతేనా' అనుకుంటావు. నీ గురించి నేనేం రాసినా, 'అయ్యో, ఇంత చిన్నమాటలో ఇమిడిపోయిందే' అని బాధవేస్తుంది. చెప్పలేని నా ప్రేమని సిరాగా మార్చి రాస్తున్నాను. ప్రతి అక్షరంలోనూ అది ప్రత్యక్షంగా ఉంది. చివరిగా మన అనుబంధం ఉషోదయం నీడలా తరిగిపోకుండా సాయంసంధ్యలా పెరగాలని కోరుకుంటూ..నీ.''

ఉత్తరం చదవడం పూర్తయ్యాక, తెల్లని పలువరుస సన్నని గీతై ఆమె పెదవుల మధ్య మెరిసింది.

గుండ్రని ఆమె ముఖం చందమామలాగా ఉంటుంది. ఆ చందమామ ఇచ్చే వెన్నెలంతా ఆమె కళ్ళల్లోనే ఉన్నట్లుంటుంది. తను నడుస్తుంటే ఆమె జడ అల్లరి పనేదో చేసి జఘనపు చిరుదెబ్బలు తింటున్నట్లుగా అటూ ఇటూ ఊగుతూ ఉంటుంది. పోనీలెమ్మని ముందుకు వేసుకుంటే అక్కడ కోల్పోయిన స్నేహితులని ఇక్కడ చూసుకుని ఆనందిస్తుంది ఆ జడ. ఆమె వల్ల తమకి వచ్చిన కొత్త అందాలని చూసి, మురిసిపోతూ ఉంటాయి ఆమె ధరించే దుస్తులు. పుట్టినప్పుడే



ఆమెని చూసి, సూర్యుడు తన కాంతిని సగం ఆమెకి ఇచ్చేసి ఉంటాడు. అందుకే కాబోలు ఆమె గులాబీరంగులో ఉంటుంది. తల్లిదండ్రులు ఆమెకి పెట్టిన పేరు 'శ్రావ్య'.

డిగ్రీ ఇంకో నాల్గైదు నెలల్లో ముగుస్తుందనగా ఈ ఉత్తరం వచ్చింది. మరోసారి దాన్ని చదివింది ఆమె. 'వీడికి గట్టిగా బుద్ధి చెప్పాలి' అనుకుని చిరునవ్వు నవ్వుకుంది.

★ ★ ★

''నీ ఉత్తరం చదివాను'' అంది శ్రావ్య. ఆమె ముఖం గంభీరంగా ఉంది. అతడు చాలా యాంగ్జయిటీగా చూశాడు. ఉత్తరం రాసి, నాలుగు రోజులైంది. తనే వచ్చింది. కానీ...ఏం జవాబు ఇస్తుందో?

అయితే సింపుల్‌గా ''నీ హ్యాండ్ రైటింగ్ చాలా

బావుంది'' అంది శ్రావ్య. అతడికి తనేం విన్నాడో అర్థంకాలేదు. ప్రేమలేఖ రాస్తే హ్యాండ్ రైటింగ్ గురించి కాంప్లిమెంట్ ఏమిటి?

ఇద్దరూ నడుస్తున్నారు.

ఇక ఆమె గాంభీర్యాన్ని వదిలేసి చిన్నగా నవ్వింది. ఆ సస్పెన్స్ తనకే ఇష్టం లేనట్లుగా ''నువ్వు కూడా నీ రైటింగ్‌లాగా ఉంటావోయ్ మొద్దూ'' అంది చిన్నగా.

క్షణకాలం స్తబ్ధం. ఆమె జవాబు అర్థమవ్వగానే అతడి ముఖం పువ్వులాగా విచ్చుకుంది. అతని మనసు సంతోషంతో పరవశించిపోయింది.

''థాంక్యూ శ్రావ్యా!'' అన్నాడు మనస్ఫూర్తిగా.

అతడు నిజంగానే బావుంటాడు. ఎర్ర. రంగు ఒక మాదిరిగానే కళ్ళు చాలా ఆత్మవిశ్వాసంతో నిండి ఉంటాయి. తన సబ్జెక్టులన్నింటిలో గ్రిప్ ఉంది అతనికి. దాంతో మార్కులు అవే వస్తూ ఉంటాయి. దీనికి తోడుగా చక్కటి భావుక హృదయం ఉంది. అతని మీద శ్రావ్యకి సదభిప్రాయమే ఉంది.



ఇంకో రెండు నెలలు ఆగితే బహుశా ఆ ఉత్తరం తనే రాసి ఉండేది.

ఆమె ఒక్క క్షణం ఆగి ''అయితే, మన పెళ్ళి జరగాలంటే ఒక చిన్న షరతు'' అంది.

అతడు కాస్త ఆశ్చర్యంగా ''షరతా?'' అన్నాడు.

''అవును!''

''ఏమిటది?''

శ్రావ్య చుట్టూ చూసింది. దగ్గర్లో ఎవరూ లేరు. ఒకసారి అతని ముఖంలోకి చూసింది. కొంచెం సందిగ్ధం. తను చెప్పేది వింటే అతను ఏమనుకుంటాడో?

''చెప్పు శ్రావ్యా. ఏమిటది?'' మళ్లీ అన్నాడతను.

ఆమె లోగొంతుతో నిదానంగా అంది. ''విహారీ మన చదువు ఇంకో మూడు నెలల్లో పూర్తవుతుంది. అదయ్యేలోపు...''

''అయ్యేలోపు?''

''నువ్వు నన్ను ముద్దు పెట్టుకోవాలి. అదే షరతు'' అంది.

అతను అంత ఆశ్చర్యాన్ని ఎప్పుడూ పొంది ఉండడు. అది జోకో, నిజమో తెలియడం లేదు. ఉత్తరం చదివి, రైటింగ్ బావుంది అంది. ఇప్పుడు పెళ్ళయ్యే లోపే ముద్దుపెట్టుకోవాలి అంటోంది. ఎవరైనా దూరంగా ఉండాలి అంటారు.

అతని ఆశ్చర్యాన్ని గమనించి ''నువ్వు విన్నది కరక్టే. మన డిగ్రీ అయ్యేలోపు నువ్వు నన్ను ముద్దు పెట్టుకోవాలి- అదీ ఏకాంతంలో! అప్పుడే మన వివాహం'' అంది శ్రావ్య.

''గడువు రేపట్నించీ మొదలు'' అంది మళ్లీ.

విహారికి అర్థం అయింది షరతు. ఆమె ఒంటరిగా ఉన్నప్పుడు తను ఆమెని కిస్ చేస్తే చాలు. కానీ అలా విడిగా దొరకకుండా ఎవరో ఒకరితో కలిసి ఉండే ఛాన్స్ ఆమెకి చాలానే ఉంది.

అతని ఆలోచన చదివేసినట్లుగా ఆమె మళ్లీ చెప్పింది. ''నేను నీకు ఒంటరిగా దొరకడానికి ట్రై చేస్తాను''

ఆమె అలా అంటుంటే ఆమె కళ్ళు వెక్కిరింతగా నవ్వడం అతడు గమనించాడు. అసలు అదేం షరతో అర్థంకావడంలేదు. ఎలాగూ తాను ఏకాంతంగా దొరుకుతానంటోంది. తను ముద్దుపెడతాడు. వివాహం జరుగుతుంది. ఇందులో ఇక షరతేం ఉంది? కానీ ఏ...దో ఉంది.

''సరే శ్రావ్యా నేను ఒప్పుకుంటున్నాను'' అన్నాడు విహారి నవ్వుతూ. శ్రావ్య కూడా నవ్వింది.

★ ★ ★

ఆరోజు ప్రాక్టికల్స్ చివరిరోజు. సాయంత్రం అయిదున్నర అవుతోంది. చాలామంది అప్పటికే కంప్లీట్ చేసి వెళ్ళిపోయారు. అక్కడక్కడా ఒకళ్ళిద్దరు ఉన్నారు. డిమాన్‌స్ట్రేటర్ దూరంగా కూర్చుని, ప్రక్కనాయనతో ఏదో మాట్లాడుతున్నాడు.

శ్రావ్య చివరికి వచ్చింది. విహారి ఒకసారి ఎక్స్‌పెరిమెంట్‌ని రీకాల్ చేసుకుంటున్నాడు. అతని దగ్గరికి నడిచింది శ్రావ్య.

''విహారీ! అంతా బాగానే ఉంది. మరి ఈ ఆన్సర్ రాంగ్ వస్తోంది ఏమిటి?'' అంది.

అతడొకసారి చూసి ''లాగ్‌రిథం బదులు యాంటీ లాగ్‌రిథం వేస్తే అలాగే వస్తుంది మరి'' అన్నాడు నవ్వుతూ.

శ్రావ్య మూతి తిప్పి ''ఒప్పుకున్నాంలే నువ్వు జీనియస్‌వని'' అంది.

''ఛ, అదేంకాదు'' అన్నాడు సిన్సియర్‌గా. ఆమె లెక్కని సరిచేసుకోసాగింది.

విహారి ఆమె వంక చూశాడు. తలంటుకుని వచ్చింది. ముంగురులు గాలికి మెల్లిగా ఊగుతు

## సత్తా చూపిస్తా

మార్కెట్లో బాగా పేరున్న సంస్థలు నిర్మించే చిత్రాలంటే అంతా ఎంతో ఆసక్తి చూపిస్తారు. బాలాజీ టెలీఫిలిమ్స్‌వారు సినిమాల కోసం తమ సంస్థని బాలాజీ ఫిల్మ్స్ లిమిటెడ్‌గా మార్చి 'కృష్ణకాటేజ్' పేరుతో ఓ భారీచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నటించే అవకాశాన్ని చేజిక్కించుకుంది ఇషా కొప్పీకర్. ఫిబ్రవరి నాటికి షూటింగ్, ఇతర కార్యక్రమాల్ని ముగించుకుని విడుదలయ్యే ఇండస్ట్రీలో ఈ చిత్రం గురించి భారీ అంచనాలున్నాయి. సొహెయిల్‌ఖాన్, నటాషా, దివ్య పలాట్, బ్రిజేష్ హిర్జీ, హిరేన్ తేజ్‌వానీ, రతీ అగ్నిహోత్రిలు ఈ చిత్రంలో నటిస్తున్నారు. వినోద ప్రధానంగా సాగే ఈ చిత్రంలో తన సత్తాని నిరూపించుకుంటానంటోంది ఇషా. వెయిట్ అండ్ సీ.

న్నాయి. ఆకుపచ్చ ఓణీలో ఆమె అందం ద్విగుణీకృతం అయినట్టుగా ఉంది. ఆమె కళ్ళు బుక్స్ మీదే ఉన్నాయి. ఆమె ఎద కూడా పుస్తకాన్ని తాకాలని తాపత్రయపడుతున్నట్టుగా ఉంది.

అతడొకసారి చుట్టూ చూశాడు. దగ్గర్లో ఎవరూ లేరు. తాము ఇద్దరే. ఎందుకోగానీ 'ఆమె తనది' అనే ఫీలింగ్ చాలా హాయిగా అనిపిస్తోంది అతనికి. ఆమె మెడమీద మునివేళ్ళతో తా... అతడు బరువుగా శ్వాస తీసుకున్నాడు.

రెండడుగులు ఆమె వైపు వేశాడు.

ఇంతలో ''హమ్మయ్య'' అంది శ్రావ్య.

విహారి ఆమె కళ్ళల్లోకి చూస్తూ ''ఆన్సరొచ్చిందా?'' అన్నాడు.

''ఊఁ'' అని నవ్విందామె.

''సరే పద'' అన్నాడతడు మామూలు మూడ్‌లోకి వచ్చేస్తూ.

★ ★ ★

మర్నాటినించీ ప్రిపరేషన్ హాలిడేస్. స్టూడెంట్స్ అందరూ మధ్యాహ్నం చిన్న సైజ్ పిక్నిక్ ప్రోగ్రాం వేసుకున్నారు లోకల్‌గానే, బీచ్ దగ్గర.

అందరూ జాలీగా బస్ దిగారు. మళ్లీ లైఫ్‌లో ఈ కాలేజీ రోజులు రావు. ఎంజాయ్ అన్న ట్టుగా వున్నారందరూ. ఇక దాదాపు అదే చివరి కలయిక అందరికీ. తర్వాత నెలలో ఎగ్జామ్స్.

అబ్బాయిలందరూ ఎవరికి వారే హీరోల్లాగా ఫీలయిపోతూ ఆనందిస్తున్నారు. అమ్మాయిలందరూ సీతాకోకచిలుకల్లాగా మెరిసిపోతున్నారు. వాళ్లని ఏదో ఒకటి అని, తగిన రిటార్ట్ తింటూ ఉడుక్కుంటున్నారు అబ్బాయిలు. వాతావరణం అంతా సరదాగా ఉంది.

విహారి సముద్రాన్ని చూస్తూ ఇసుకలో కూర్చున్నాడు. సముద్రంలో తెలియని, తెలుసుకోలేని అందం ఉందనిపిస్తుంది అతనికి.

శ్రావ్య అక్కడికి వచ్చింది. ''ఏం బాబూ బుద్ధుడిలాగా అలా కూర్చున్నావు? మీ ఫ్రెండ్సందరూ స్నానానికి దిగారు. నువ్వు చేయవా?'' అంది.

అతడు నవ్వి ''దానికన్నా నాకు ఇలా చూడడమే ఇష్టం'' అన్నాడు.

''ఏం, కవిత్వాలు అల్లుకుంటూనా?'' అంటూ నవ్వి ''సర్లేపద. అటు పార్క్‌లోకి వెళ్దాం'' అంటూ దారితీసింది శ్రావ్య. అతనామెని అనుసరించాడు.

సముద్రానికి కొంచెం దూరంలో చాలా అందంగా కట్టారు పార్కుని. స్నానం చేసి వాళ్ళు అక్కడక్కడా అలసట తీర్చుకుంటూ కూర్చుని ఉన్నారు. కొందరు ప్రేమపక్షులు ఊసుల్లో మునిగిపోయి ఉన్నారు. చుట్టూ పచ్చని చెట్లు.

వాళ్ళిద్దరూ నడిచి, ఓ మూలాగా పచ్చికమీద కూర్చున్నారు. వాళ్లిద్దరి మధ్యా నిశ్శబ్దమే రాయబారిగా మారింది. కళ్లే కబుర్లు చెప్పుకున్నాయి. అతని కళ్లల్లో ఆమె మీద అవ్యాజమైన అనురాగం ఉట్టిపడడం ఆమె గమనించింది. ఆరెంజ్ కలర్ డ్రెస్‌లో శ్రావ్య మనోహరంగా ఉంది.

నెమ్మదిగా అతని భుజం మీద చెయ్యి వేసి ''ఏంటి విహారీ అలా చూస్తున్నావు?'' అంది. అతడు చిన్నగా నవ్వి ''ఏం లేదులే. ఒక ప్రశ్నకి సమాధానం చెప్తావా?'' అన్నాడు.

ఆమె ఆసక్తిగా ''ఏమిటా ప్రశ్న?'' అంది.

అతడు చేత్తో ఓ కొబ్బరిచెట్టుని చూపిస్తూ ''అటు చూడు'' అన్నాడు. అక్కడ చూస్తే ఆ చెట్టుమీద రెండు చిలకలు వాలి ఉన్నాయి. ముక్కులతో రాపాడించుకుంటూ బాగా దగ్గరగా ఒదిగిపోయాయి.

''వాటిని చూస్తుంటే నీకేం అనిపిస్తోంది?'' అన్నాడు.

ఈసారి సిగ్గుతో ఆమె మనసు బరువెక్కింది. ఏదో చెప్పలేని ఫీలింగ్, అంతా నిశ్శబ్దంగా ఉంది. దగ్గర్లో ఎవరూ లేరు. అతడామెకి దగ్గరగా జరిగాడు. అతని ఊపిరి చెంపమీద వెచ్చగా తాకుతోంది. మనసుకి మత్తెక్కుతున్నట్లుగా ఉంది.

''పోనీ నేను చెప్పనా?'' అన్నాడు.

శ్రావ్య మాట్లాడలేదు. అతడామె చుబుకాన్ని ఎత్తిపట్టుకుని, కళ్లల్లోకి చూశాడు. ఆమె బరువుగా రెప్పలు దించేసుకుంది.

''మనం కూడా... ఆ చిలకల్లాగా... అయిపోదామా?'' అన్నాడు లోగొంతుతో.

ఆమె మాట్లాడలేదు. అయినా పెదవుల ప్రకంపన తెలుస్తోంది.

అతడొక్క క్షణం పూరుకుని- ''మరి మనకి రెక్కలు లేవుగా!'' అంటూ నవ్వి, ఆమె భుజంమీద నుంచి చేతులు తీసేశాడు.

★ ★ ★

రాత్రి తొమ్మిదన్నర దాటింది.

బహుళ విదియ. వెన్నెల బాగానే ఉంది. కిటికీలోంచి ఆ వెన్నెలని చూస్తున్నాడు విహారి. భావుకుడు కూడా కావడంతో వెన్నెలని బాగా ఎంజాయ్ చేయగలుగుతున్నాడు.

ఇంతలో తలుపు దగ్గర అలికిడి అయింది. నవ్వులు వినబడుతున్నాయి. తలుపువేసిన చప్పుడు అయింది. అతడు వెనక్కి తిరిగాడు.

గుమ్మం దగ్గరే అందమైన శిల్పంలా నిలబడి ఉంది శ్రావ్య. గదిలో ట్యూబ్‌లైట్ కాంతి వెన్నెల్లా పరుచుకుని ఉంది. దాంతో మరీ మెరి

## గ్లామర్‌లేడీ

సినిమాల్లో నటిస్తూ మోడలింగ్ కూడా చేస్తూ అదనపు ఆదాయాన్ని అంతకుమించిన గ్లామర్‌ని సంపాదించుకునే తారలు ఇప్పుడు చాలామంది ఉన్నారు. 'మై మాధురీదీక్షిత్...' చిత్రం తర్వాత బాగా వార్తల్లోకి వచ్చిన మాధురీదీక్షిత్ ఇప్పుడు ఇమామీ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేస్తోంది. ఈమధ్య ఈ కంపెనీ ఫంక్షన్‌లో కలిసిన మాధురీ మహేష్ మంజ్రేకర్ కొత్త చిత్రంలో నటిస్తున్నట్టు ప్రకటించింది. 'మహేష్ కొత్తచిత్రంలో ఛాన్స్ వచ్చింది. ఈ చిత్రంలో వెరైటీగా కన్పించే పాత్ర నాది' అంటూ చెప్పుకొచ్చింది మాధురీ. ఇంతకీ ఆ పాత్ర ఎలాంటిదో తెలుసుకోవాలంటే కొన్నాళ్ళు ఆగాల్సిందే.



సిపోతోందామె. సిగ్గుతో కాబోలు కద లేదు అక్కడినించి. అతడు తనవైపు వస్తున్న ధ్వ తల ఎత్తలేకపోతోంది.

''శవీ!'' అని పిల్చాడతడు నె ్మదిగా. ఆ పిలుపు మధురంగా అనిపించింది ఆమెకి. ఆమె భుజాల చుట్టూ చేతులేసి ''ఏమి ి ఇదంతా సిగ్గే?'' అన్నాడు.

ఆమె మరింత ముడుచుకుపో ంది. కానీ మనసంతా హాయిగా అనిపిస్తోంది. న ్న చెలికాడు ఎదుటికొచ్చాక ఈ పాడు సిగ్గేమి ి వదలనంటోంది.

అతడు తమాషాగా నిట్టూర్చాడ ''అందుకే కాబోలు అన్నారు, భార్య హోదా ఆ దానికి కొత్త సిగ్గుల్ని మోసుకొస్తుందట.. నువ్వు ఈ పాలని మోసుకొచ్చినట్టు'' అని నవ్వాడు. ్రావ్య కూడా నవ్వింది.

అలా మొహమాటం తప్పుకుం వాళ్లిద్దరినీ వదిలేసి.

''మోసుకొచ్చిన ట్టు కాదు, తీసుకొచ్చినట్టు. ఇదేమన్నా బిందా?'' అంటూ అతని భాషకి నవ్వం దామె.

విహారి ఆమెకి వినిపించీ వినిపించ కుండా ్గా ఏదో అన్నాడు. ఆమెకి అర్థమై అతని ీపు మీద గట్టిగా గిచ్చింది. ''అమ్మో'' అన్నాడతడు.

''ష్ ... రవకండి. ఏంటీ అన్నారు...'' అంది పెదాలు బిగిస్తూ.

అతడు నవ్వి ''ఏం లేదులే. అవునూ ఆ సిగ్గంతా ఏ యింది?'' అన్నాడు ఆటపట్టిస్తూ.

శ్రావ్య స్ప ంగా నవ్వేసింది. ''సర్లే ఈ పాలు తీసుకోండి'' ంది గ్లాసు ఇస్తూ. అతడు గ్లాసు తీసుకుని ఒక చే ు ఆమె భుజాల చుట్టూ వేసి మంచం వైపు నడిపి ాడు. ఇద్దరూ మంచం మీద కూర్చున్నారు.

''అస ు పాలు భార్యే సగం ముందు తాగి, తర్వాత ర్తకి ఇవ్వాలి. తెలుసా?'' అన్నాడు విహారి. ఆమెకి కూడా ఇదేదో సరదాగానే అనిపించింది.

''ఎం ుకేంటి?'' అంది.

''గుడ్ ఆమాత్రం ఆసక్తి ఉండాలి. సరే ముం ు కాసిని తాగి ఇవ్వు చెప్తాను'' అంటూ గ్లా ు ఇచ్చాడు.

శ్రావ్య అతన్ని అనుమానంగానే చూస్తూ సగం పాలు తాగి ఇచ్చింది. అతడు ఆ మిగిలిన పాలు తాగి గ్లాస్ పక్కన పెట్టాడు. ''ఇప్పుడు బాగా తియ్యగా ఉన్నాయి. అందుకని'' అన్నాడు కళ్లతో నవ్వుతూ. ఆమెకి బయట ఉన్న వెన్నెలంతా తన మనసులోకి వచ్చేసినట్టనిపించింది. ఉత్సాహంగా కూడా అనిపించింది. బిడియం ఎప్పుడో తప్పుకుంది. మంచం మీద బాసింపట్టు వేసుకుని కూ ్చుంది శ్రావ్య.



విహారికి చాలా ఆనందంగా అనిపించింది. ముడుచుకుపోతే ఏమీ ఉండదు. కానీ ఇలా కోపరేట్ చేస్తే ఎంతైనా ఎంజాయ్ చేయవచ్చు. ఆమెని అలా చూసి, కాసేపు అల్లరి చేద్దామనుకున్నాడు.

''ఏం భార్యామణీ, అప్పుడే అంత తొందరైతే ఎలా?'' అన్నాడు కవ్వింపుగా.

ఆమెకి ఆశ్చర్యం అనిపించింది. 'తొందరేంటబ్బా' అనుకుని ''తొందరేంటి?'' అంది.

విహారి నవ్వాడు. ''అదే బాసింపట్టు వేసుకున్నావు గదా- ఒడిలోకి పాపాయి కావాలి అన్నట్టుగా ఉంటేనూ...'' అన్నాడు.

ఆమె అతని చెవి పట్టుకుని గుంజుతున్నట్టుగా చేసి ''నాకేమీ తొందరలేదు బాబూ! అయినా నా మంచం నా ఇష్టం'' అంది ముద్దుగా.

''చిత్తం. మరి నా పెళ్ళాం నా ఇష్టం'' అని కౌగలించుకోబోయాడు.

శ్రావ్య అతన్ని నెట్టేసి తర్జనితో బెదిరిస్తునట్టుగా అంది ''ఒప్పుకోను ఒంటిమీద చేయి వేశావంటే'' అంది.

అతడు ఒక్క క్షణం ఆలోచిస్తున్నట్టు పోజు పెట్టి ''మరి, ఎలాగబ్బా?'' అన్నాడు.

''ఏంటి ఎలాగబ్బా?''

''అదే చేయి వేయకపోతే..పోనీ, కాలు వెయ్యనా?'' అన్నాడు అల్లరిగా.

అతడు అడిగిన విధానానికి నవ్వు వచ్చింది శ్రావ్యకి. ఆమె నవ్వుని కనిబెట్టే గబుక్కున ఆమె ఒళ్ళో పడుకున్నాడతడు.

వాళ్ల సరదాకి తమ సహకారం అన్నట్టుగా అగరొత్తులు సువాసనలు వెదజల్లుతున్నాయి. శ్రావ్య అతని తల నిమురుతూ వుండిపోయింది చాలా సేపు.

అతడి దృష్టి ఆమె మెడలోని మంగళసూత్రాల మీద పడింది. మంగళసూత్రాలు! భార్యాభర్తల్ని కలిపి ఉంచే బంగారుబంధం.

## అందమైన భామ

**అసలే అందమైన భామ, అందులోనూ కళ్ళు మిరుమిట్లు గొలిపే డ్రెస్ ధరిస్తే ఇంకెంత అందంగా ఉంటుందో? రవీనా టాండన్ ఇప్పుడలాగే కన్పిస్తోంది. త్వరలో అనిల్‌తడానీని వివాహమాడబోతున్న రవీనా తన పెండింగ్ పనుల్ని చకచకా చేసేసుకుంటోంది. ఎక్కడ ఫంక్షన్స్‌కి వెళ్లినా కళ్లల్లో ఏదో తెలీని సంతృప్తి కన్పిస్తోంది. పెళ్ళికళ అప్పుడే ఆమెలో ప్రవేశించి సంపూర్ణత్వాన్ని స్తోంది. సినిమా షూటింగ్‌లని త్వరత్వరగా ముగించుకోవడంతో పాటూ తనకి ప్రత్యేకంగా అప్పజెప్పిన చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీ ఛైర్ పర్సన్ బాధ్యతల్లో కూడా తలమునకలై ఉంది.**

''శ్రవీ!'' పిలిచాడు.

''ఊఁ''

ఆమె మంగళసూత్రాలని రెండు చేతులతో మూ పట్టుకుని ''ఈ సూత్రాలు ఏం చెబుతూ ఉంటాయో తెలుసా?'' అన్నాడు.

''తెలుసు'' అంది శ్రావ్య చిన్నగా.

''ఏం చెప్తాయి?''

ఆమె ముందుకి వంగి, అతడి చెంప మీద ముద్దుపెట్టి నుదుటిమీద నుదురు ఆన్చి చెప్పింది-

''భార్యాభర్తల్ని తాము భౌతికంగా మాత్రమే కలిపి ఉంచగలమని. కానీ తమకంటే బలమైన బంధం వేరొకటి ఉందనీ చెప్తాయి. ఆ బంధమే ప్రేమ. ప్రేమ ఉన్నప్పుడే భార్యాభర్తలు సంపూర్ణంగా కలిసి ఉండగలరు''

అతడు ఆమె వైపు అపురూపంగా చూశాడు. చక్కటి విశ్లేషణ! రెండు క్షణాల తర్వాత ''నీ మీద నాకు అలాంటి ప్రేమే ఉందిరా'' అన్నాడు.

ఆమె నవ్వి ''నాకు తెలుసురా'' అంది.

''ఏంటీ, 'రా'నా? నన్ను 'రా' అంటావుటే?'' అన్నాడు నాటకీయంగా.

''అంటానురా. ఎందుకంటే నువ్వు నా బుజ్జి మొగుడివి కాబట్టి'' అంది అతని నుదుటిని ముద్దాడి. తర్వాత కొనసాగిస్తూ ''నీ ఉత్తరంలో నువ్వు ఒకవేళ నేను అంగీకరించకపోతే నిరాశపడననీ, జీవితంలో ఏదైనా సాధించి కనిపిస్తాననీ నాతో జీవితం నీకు ఆనందాన్నిస్తుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాననీ రాసినప్పుడే నీ వ్యక్తిత్వం అర్థమైంది. నీమీద నమ్మకం, ఇష్టం ఇంకా పెరిగాయి'' అంది.

అతడు మనసులో అనుకున్నాడు ''థాంక్యూ శ్రావ్యా! నీ నమ్మకాన్ని వమ్ముచేయను''

తరువాత అన్నాడు- ''శ్రావ్యా! నన్ను ఓ సందేహం మాత్రం వదలడం లేదు. తీరుస్తావా?''

''చెప్పండి. ఏమిటది?'' అంది అభయం ఇస్తున్నట్లు చేయి పెట్టి.

''అదే... నీ షరతులో నేను ఓడిపోయాను కదా! అయినా నువ్వు అభ్యంతరం ఏమీ చెప్పలేదు మన పెళ్లికి''

ఆమె ముఖంలో రవ్వంత బాధ తొంగి చూసింది. రెండు క్షణాలు సంశయం తర్వాత నిశ్చయించుకున్నట్లుగా చెప్పింది ''అది షరతు కాదు విహారీ.. పరీక్ష. ఓ ఆడది నీ ప్రేమను అంగీకరించి, ముందుగానే ముద్దుపెట్టుకునే అవకాశం కూడా ఇస్తే నువ్వు 'మగవాడి'లాగా ప్రవర్తిస్తావా? లేక నా ఊహల్లో ఉన్న 'విహారి'లాగా ప్రవర్తిస్తావా అని పరీక్ష. నేను నీకు దగ్గరవుతున్నట్టుగానే నాకూ అన్పించింది. కానీ నువ్వే గెలిచావు. నీమీద నాకు ఎంతో నమ్మకం ఉన్నా పరీక్షంటూ చేశాను కాబట్టి అయాం సారీ!'' అంది మనస్ఫూర్తిగా.

అతడు ఆమె ఒళ్ళో నుంచి లేచాడు. ''శ్రావ్యా! గెలుపు అనేది శారీరకంగా మాత్రమే అయితే ఓకే. కానీ మనసుని కూడా కలిపితే మాత్రం నేను ఓడిపోయాను. అవకాశం వచ్చినప్పుడు నేనూ టెంప్ట్ అవుతూనే ఉన్నాను. ఆరోజు సముద్రం దగ్గర గానీ, మన ల్యాబ్‌లోగానీ... ఇలా! కానీ, నా సిద్ధాంతానికి కట్టుబడి నిగ్రహించుకున్నాను'' అన్నాడు.

శ్రావ్య ఆశ్చర్యంగా అతని వంక చూసింది. ''సిద్ధాంతమేమిటి?'' అంది.

అతడు చెప్పసాగాడు. ''ముద్దు అనేది భార్యాభర్తల మధ్య ఒకరిలోంచి ఒకరిలోకి ప్రవహించే రసానుభూతి. వాళ్ళిద్దర్నీ మమేకం చేసే అందమైన బంధం. అది అలా పవిత్రంగానే ఉండాలి తప్ప, పొదలచాటున, గడ్డివాముల వెనకాలపడి దాని విలువని కోల్పోగూడదు. అందుకే, అవకాశం వచ్చినప్పుడు కూడా నిగ్రహించుకున్నాను. అయితే అది 'పరీక్ష' అని మాత్రం అనుకోలేదు. మన ప్రేమ మీద నాకు పూర్తి నమ్మకం ఉంది. అది ఈరోజు నిజమైంది''

'నా నమ్మకం కూడా నిజమైంది విహారీ!' అనుకుంది శ్రావ్య.

కొన్ని క్షణాలు గడిచాయి.

అతడు వాతావరణం తేలిక చేయడం కోసం ఆమె మెడని రెండు చేతులతో చుట్టి ఆమె చెంపకి చెంప ఆన్చి ''ఆ లైటు చూడు మనిద్దర్నీ ఎలా చూస్తోందో?'' అన్నాడు.

''అయితే పొమ్మనండి అవతలికి'' అంది నవ్వుతూ శ్రావ్య.

''పాపం, ఉండనీ. ఇంతవరకూ అది ఏ జంటనీ తనివితీరా చూడనేలేదుట'' అన్నాడు విహారి జాలి నటిస్తూ.

''వీల్లేదు. మనిద్దరి మధ్యా ఎవరూ ఉండకూడదు'' అంది ఆమె చిలిపిగా.

అతడు వెంటనే అందుకుని ''నీ మాట కొంచెం సవరిస్తాను. మనిద్దరి మధ్యా 'ఏమీ' ఉండకూడదు'' అన్నాడు.

''చంపుతా పిచ్చివాగుడు వాగితే'' అంది శ్రావ్య తగ్గకుండా.

అతడు నవ్వేశాడు. ''సర్లేగానీ, ఇందాకటి నుంచీ గెలుపు ఓటముల గురించి మాట్లాడుకున్నాం గదా! ఓ ప్రశ్న'' అన్నాడు.

''ఏమిటి?''

''మనిద్దరమూ గెలిచే ఆట ఒకటుంది. ఏంటో చెప్పుకో?'' అన్నాడు.

''నాకు తెలీదు బాబూ! నువ్వే చెప్పు'' అందామె గోముగా.

గంటసేపటి తర్వాత, ఆమెకి తెలిసింది ఇద్దరూ గెలిచే ఆట గురించి.

చిరుచెమటతో తడిసిన ఆమె ముఖం వంక ఇష్టంగా చూశాడు విహారి. ఆమె చెవి దగ్గర నోరుపెట్టి ''ఐ లవ్ యూ శ్రవీ! ఫరెవర్'' అన్నాడు మంద్రంగా.

శ్రావ్య అతన్ని మనసారా దగ్గరగా హత్తుకుంది.

☆

## ఓల్డ్ ఈజ్ గోల్డ్

**'కష్టపడి చావుకు కారణాలెన్నో...' అన్నట్టు కొన్ని సినిమాలు ప్రారంభమై విడుదలకి సిద్ధంగా కాకుండానే మూలనపడుతుంటాయి. పదిహేడేళ్ల క్రితం ప్రారంభమై ఆర్థిక ఇబ్బందులతో షూటింగ్ వాయిదా పడిన ఓ చిత్రం ఇప్పుడు విడుదలకి సిద్ధం అవుతోంది. అదీ ఓ పెద్దహీరో చిత్రం కాబట్టి దానికి ఇచ్చే ప్రాధాన్యత మామూలుగా ఉండదు. బిగ్‌బీ అమితాబ్ 17ఏళ్ళ క్రితం ప్రారంభించిన జమానత్ చిత్రం ఇప్పుడు శరవేగంగా షూటింగ్ పూర్తిచేసుకుంది. అమితాబ్‌తో పాటూ ఈ చిత్రంలో కరిష్మాకపూర్, అర్షాద్‌వర్షీ ఈ చిత్రంలో నటిస్తున్నారు. అంధుడైన లాయర్‌గా అమితాబ్ నటిస్తున్నారీ చిత్రంలో. కరోడ్‌పతీ ప్రోగ్రాం పుణ్యమాని ఇప్పుడు అమితాబ్ అప్పులు తీరిపోయాయి. చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ చిత్రాన్ని పూర్తిచేసిన సంతృప్తితో ఉన్నాడాయన.**

